

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే విద్య మాత్రమే

### ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి, ఎమ్మెల్యే ఆదాల



**నెల్లూరు రూరల్, మే 1, ప్రభాతవార్త** అన్ని ప్రాంతాలు మంచి అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఇంట్లో పిల్లలు చక్కగా మంచి చదువులు చదువుకోవాలన్న చక్కటి ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులు రూపురేఖల దిశ దిశలను మార్చే విధంగా కార్యక్రమాలను చేయడం జరిగిందని ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి చెప్పారు. రేపటి తరానికి మనం ఏదైనా ఇవ్వగలిగిన ఆస్తి ఉందంటే అది ఒక నాణ్యమైన అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య మాత్రమేనని ఆయన తెలియజేసారు. నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపురు గ్రామంలో నెల్లూరు పార్లమెంటు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, ఎంపిపి బూడిద విజయ్ కుమార్, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సౌత్ మోపురు గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ టిడిపి నాయకులు మన్నారపు శివయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి వైసిపి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామాల అభివృద్ధి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని భావించి తెలుగుదేశం పార్టీని వీడి స్వచ్ఛందంగా వైఎస్ఆర్‌సిపిలో చేరిన మన్నారపు శివయ్యను వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మనస్ఫూర్తిగా అభినందించి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తమపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి రూరల్ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన మన్నారపు శివయ్య, ఆయన మిత్ర బృందానికి గౌరవప్రదమైన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, సముచితమైన స్థానం కల్పించడం అన్ని విధాలా అండగా ఉంటానని రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల జెసిఎస్ అధ్యక్షులు చేవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తుమల కిరణ్ రెడ్డి, సతీష్ యాదవ్, వేమిరెడ్డి హంసకుమార్ రెడ్డి, వేమిరెడ్డి అశోక్ రెడ్డి, వేమిరెడ్డి ఆనంద్ రెడ్డి, సౌత్ మోపూర్ గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## యువత పెడదారిన పయనించవద్దు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** రాత్రి వేళల్లో రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన చోదకులపై శాఖపరంగా కఠిన చర్యలు తప్పవని కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టి సారించి గుర్తించి వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామన్నారు. మద్యం సేవించి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాలో మద్యం సేవించి వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. . గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు చేరవేయాలన్నారు

## విమానాశ్రయం నిర్మిస్తాం: నారా లోకేష్



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే నగరానికి దగ్గరలో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చాడు. బుధవారం నగరంలోని విఆర్సీ కళాశాల క్రీడా ప్రాంగణంలో యువగళం కార్యక్రమంలో భాగంగా, యువతతో ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నాడు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో నగరంలో విమానాన్ని ల్యాండ్ చేస్తానని ఆయన హామీ ఇచ్చాడు. ఒక్క నెల మాత్రమే ఓపిక పట్టాలని అధికా రంలోకి వచ్చేది ఎన్డీఏ కూటమేనని, కూటమి ఏర్పాటు చేసింది, వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకేనని లోకేష్ చెప్పాడు. చంద్రబాబు సీఎం కాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై సంతకం చేస్తానన్నాడు. నగరాభివృద్ధి కోసం నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు రూ. 5500కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పథకం, పార్కులు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేశాడన్నాడు. 43వేల టిడ్కో గృహాలను హైటెక్నాలజీతో నిర్మించాడని, పేదలకు అందాల్సిన ఇళ్ళను ఈ వైసీపీ ప్రభుత్వం పేదలకి అందించకుండా వాటిని బీటలు వారేలా చేసిందని మండిపడ్డాడు. టీడీపీ గెలవాగానే నగరంలో మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చాడు. అలాంటి నారాయణ, ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే, నగర రూపురేఖలనే మార్చేస్తారన్నాడు. దేశంలోనే నగరాన్ని నంబర్ వన్ నగరంగా మార్చేస్తారన్నాడు. నేను నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం నాకు చదువు చెప్పిన గురువువైన నారాయణేనన్నాడు. ఏ-2విజయసాయిరెడ్డి దోపిడీ దొంగని ఇప్పటికే వైజాగ్‌ని దోచేసి, ఇప్పుడు నెల్లూరుకి వచ్చాడని మీరు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా, మీ ఇల్లు, ఆస్తులను కూడా జగన్‌తో కలిసి పూర్తిగా కలిసి దోచేస్తాడని విమర్శించాడు, నెల్లూరు నగర, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలని గెలిపించాలని కోరారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలని కోరాడు. అలాగే టీడీపీ అధికారంలోకి ఈ జిల్లాకి అనేక పరిశ్రమలు తీసుకొచ్చి పారిశ్రామిక హబ్‌గా తయారు చేస్తానన్నాడు. నెల్లూరు జిల్లా ప్రజలు పదికి పది అసెంబ్లీ స్థానాలను, రెండు లోక్ సభ స్థానాల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, జిల్లాలో టీడీపీ జెండాని రెపరెపలాడించాలని పిలుపునిచ్చాడు. ఈ రోజు నేను ఆ స్థానంలో ఉన్నానంటే అందుకు నారాయణ సారేనన్నాడు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మారుతున్న రాజకీయ సమీకరణాలు

### ఆనం ఆరాటం - మేకపాటి కి వరం





**నెల్లూరు ఎలక్షన్ డెస్క్: , మే1, ప్రభాతవార్త :** మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గ ఫలితాలపై జిల్లా వ్యాప్తంగా రాజకీయ పరిశీలకులు ఆసక్తి కనపరుస్తున్నారు. ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డిఏ తరపున మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పోటీ చేస్తుండగా , వైఎస్ఆర్‌సిపి అసెంబ్లీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. 40సంవత్సరాల రాజకీయ కుటుంబ నుంచి వచ్చిన తనకు ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆనం తన ఎన్నికల ప్రచార సభల్లో ఓటర్లను కోరుతున్నారు. మరోవైపు వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ తమ సోదరుడు , దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అకాల మరణంతో తాను రాజకీయ రంగప్రవేశం చేశానన్నారు. ఉప ఎన్నికల్లో ప్రజలందరి దీవెనలతో భారీమెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానన్నారు. తాను 18నెలల పదవీ కాలంలో రాజకీయ విద్యాభ్యాసంలో ప్లేక్లాస్‌ను పూర్తిచేసుకొని రేపటి ఎన్నికలు తనకు 1వ తరగతి ప్రవేశం లాంటివని విక్రమ్‌రెడ్డి ప్రచార సభల్లో మాట్లాడుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ విజ్ఞులైన ఓటర్లు చివరి ఎన్నికల అవకాశం పోటీ చేసే నాయకుడు కావాలా , 40సంవత్సరాల రాజకీయ విజన్ కోసం పనిచేసే నాయకుడు కావాలో మీరే నిర్ణయించుకోవాలని సవాల్ విసురుతున్నారు. ఈ అంశం ఓటర్లను ఆలోచనకు గురిచేస్తుందని పలువురు అంటున్నారు. నెల్లూరు పార్లమెంట్ ఎన్డిఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందిస్తున్న ప్యాకేజీలతో ఆనం రామనారాయణరెడ్డి , టిడిపిలోకి చేర్చుకుంటున్న కొందరు నాయకుల వలన ఆయా గ్రామాల్లో వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీకి భారీ ప్రయోజనం కలిగిస్తుందని రాజకీయ పరిశీలకులు అంచనాలు వేస్తున్నారు. టిడిపి కండువా కప్పుకుంటున్న నాయకుల వెంట వారి బందుగణం, అనుచరులు అతి స్వల్పంగా వెళుతున్నారంటున్నారు. ఆయా నాయకుల పట్ల ఉన్న వ్యతిరేకత ఆగ్రామాల్లోని తెలుగుదేశంపార్టీ ప్రతిష్టకు తీవ్ర ప్రతిబంధకంగా మారుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల నెల్లూరు పాళెం ప్రజాగళం బహిరంగ సభలో మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డిఏ కూటమి మిత్ర బంధాన్ని మరిచినారనే వాఖ్యానాలు విన్పిస్తున్నాయి. ఎన్డిఏ కూటమిలో భాగస్వాములైన బిజెపి, జనసేన గుర్తులను ప్రజలు ఎలా అవసరాలకు వినియోగించుకోవాలో సభలో చంద్రబాబు వివరించారు. ఆరెండు పార్టీలకు చెందిన జాతీయ, రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ నాయకుల పేర్లను ప్రస్తావించలేదు. దీంతో నియోజకవర్గ ప్రచార సభల్లో ఆనం రామనారాయణరెడ్డికి ఇరు పార్టీల నాయకుల నుంచి ఆశించిన రీతిలో సహకారం లభించడం లేదని అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. మొత్తంగా నియోజకవర్గంలో రాజకీయ పరమైన అంశాల్లో రామనారాయణరెడ్డి వ్యవహరిస్తున్న తీరు విక్రమ్‌రెడ్డికి బాగా కలిసి వస్తుందని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## మే డే సంబరాలు చేసుకున్న వైసిపి నాయకులు



**నెల్లూరు రూరల్, మే 1, ప్రభాతవార్త:** మే డే సందర్భంగా నెల్లూరు రామ్మూర్తి నగర్‌లో విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్‌టియూసి స్టేట్ జనరల్ సెక్రటరీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మే డే సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి, జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష ట్రేడ్ యూనియన్ నుంచి 150 మంది కార్మికులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి విజయసాయిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మే డే రోజు వామపక్ష నాయకులు వైసిపి పార్టీకి చేర దం తెలపడం చాలా ఆనం దం గా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్‌సీపి పార్టీ చేరిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## మంచి కోరే అభ్యర్థులను ఎన్నుకోండి ప్రచారంలో: విజయసాయిరెడ్డి, ఆదాల



**నెల్లూరు రూరల్, మే 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ప్రయోజనం ప్రతి గడపకు చేరి, ప్రతి కుటుంబం లబ్ది పొందిందని నెల్లూరు ఎంపి వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు మనకు ఏ ప్రభుత్వం మంచి చేస్తుంది ,ఎవరు మన మేలుకోరే అభ్యర్థి అని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రానున్న ఐదేళ్ల కాలంలో 24 డివిజన్లోని అన్ని ప్రాంతాలలో ఇప్పుడు కంటే అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. తాను ఇన్చార్జిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ఆ విషయాన్ని స్థానిక ప్రజలు గుర్తించి వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్‌సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ,నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి తదితరులకు 24వ డివిజన్లోని ఆర్డిటి కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు అపూర్వ ఘనస్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి 24వ డివిజన్ నుంచి స్థానిక ప్రజల్లో స్వచ్ఛందంగా తరలివచ్చి అభిమాన నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన ఉన్న అభిమానంతో, ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రచారానికి స్వచ్ఛందంగా విచ్చేసిన 24వ డివిజన్లోని ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారానికి స్వచ్ఛందంగా విచ్చేసిన ప్రజల్ని ఉద్దేశించి ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వారి వారి అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తు పైవేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజవర్గాలను అభివృద్ధి చేసేందుకు లోకల్ మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని, ఆ దిశగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకర్గాలను సమగ్ర అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, 24వ డివిజన్ ఇన్చార్జిలు నీళ్ల సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా: విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్, మే 1, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో పరిశ్రామల స్థాపనకు కృషి చేస్తానని వైయస్సార్సీపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ డివిజన్ మాగుంట లేఅవుట్ లో పార్టీ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి, స్థానిక కార్పొరేటర్ మొయ్యిళ్ల గౌరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం సరైనది కాదని, ఓటు వేస్తేనే ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజా సేవలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని, చనిపోయేంతవరకు ప్రజా సేవలోనే ఉంటానని చెప్పారు. నా చదువు పూర్తయిన తర్వాత నన్ను ఆడిటర్ చేసిన వైయస్ రాజారెడ్డి రుణం తీర్చుకోలేనిదన్నారు. అప్పటి నుండే వైయస్ కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నానని తెలిపారు. నేను పుట్టి పెరిగిన ప్రాంతంలో ఇలాంటి అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరులో ఎంపీగా పోటీ చేసున్నానని చెప్పారు. నెల్లూరులో పుట్టి పెరిగి ఇతర దేశాలలో, ఇతర ప్రాంతాల్లో వ్యాపారస్తులు గా, పారిశ్రామికవేత్తలుగా ఉన్న ప్రముఖులను ఇక్కడ పెట్టుబడులు పెట్టే విధంగా ప్రోత్సహిస్తామని చెప్పా రు. అంకిత భావంతో నెల్లూరి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

## రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్



**నెల్లూరు అర్బన్, మే1, ప్రభాతవార్త** సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్‌ను కేంద్ర ఎన్నికల పరిశీలకులు నితిన్‌సింగ్ బదారియా పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ చేపట్టారు. నెల్లూరు పార్లమెంట్ పరిధి .లోని ఉదయగిరి, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కందుకూరు, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియో జకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను ఆన్లైన్ ప్రక్రియలో ర్యాండమైజేషన్ చేసి కేటాయించా రు. డిఆర్ఓ లవన్న, ఈవీఎంల నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూధన్ శర్మ పాల్గొన్నారు.

## ఉదయగిరిలో దద్దరిల్లిన అభినవ్‌రెడ్డి బైక్ ర్యాలీ



**ఉదయగిరి, మే1, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయకళాశాల వద్ద నుండి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు ఉదయగిరి నియోజకవర్గ యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో దాదాపు 1000మంది బైకులతో పాల్గొని జెండాలు ఊపుతూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. మేకపాటి అభినవ్‌రెడ్డి బైక్‌ను నడుపుతూ ర్యాలీలో కొత్త ఉత్తేజాన్ని నింపారు. అనంతరం దారివెంబడి ప్రజలకు అభివాదం చేసుకుంటూ, చిరునవ్వుతో అభిమానులను పలకరిస్తూ ఆయన ముందుకు సాగడం జరిగింది. వైసీపీ అభిమానులతో వీధులన్నీ కిక్కిరిసిపోయి భారీగా ముందుకు సాగిన ర్యాలీ ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేకపాటి అభివన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంతగొప్పగా బైక్ ర్యాలీని విజయవంతం చేసిన అభిమానులకు, నాయకులకు అభినందనలు తెలిపారు. స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరి గుండెల్లో జగనన్న ఉన్నాడని, మా నాన్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న ఉదయగిరి నియోజకవర్గ ప్రజల అభిమానం వెలకట్టలేనిదన్నారు. మే13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి శాసనసభ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా ఉన్న వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారన్న నమ్మకం తరలివచ్చిన ఈ జన సంద్రోహాన్ని చూస్తే ఎవ్వరికైనా అర్థమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో తాను ముందుండి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటానని ప్రతి ఒక్కరి సమస్యను తీర్చే విధంగా తాను ప్రణాళికలు సిద్ధం చేసుకున్నానన్నారు. మేకపాటి కుటుంబసభ్యులను, వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్న తీరు అద్భుతమన్నారు. మేకపాటి కుటుంబం కొరకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ఈ అభిమాన జనసందోహాన్ని తాను గుండెల్లో పదిలపరుచుకుంటానన్నారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు మూలేవినయ్‌రెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీనివాసులురెడ్డి ,జేజర్ల సుబ్బారెడ్డి, ఉప్పుటూరి హరి, వెంగల్‌రెడ్డి, వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి తిరుపతి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌దాని తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్ కెనాల్‌ను పూర్తిచేసేది మేమే : విక్రమ్‌రెడ్డి



**మర్రిపాడు, మే1, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం పెగళ్ళపాడు, ఇర్లపాడు, సన్నువారిపల్లి, అల్లంపాడు పంచాయతీల్లో బుధవారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు మహిళలు మంగళహారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు లో 10 సంవత్సరాల పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి గతంలో ఎందుకు హైలెవల్ కెనాల్ పనులను పూర్తిచేయలేకపోయారని సూటిగా ప్రశ్నిస్తున్నా మన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో మాతండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి మెట్ట నియోజకవర్గాలకు సాగు నీటిని అందించే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీని ద్వారా ఉదయగిరి నియోజకవర్గానికి సాగునీరు అందుతుందన్నారు. సోమశిల ద్వారా మర్రిపాడుకు సాగునీటిని అందించాలని సూచించడంతో హైలెవల్ ఆలోచన చేశారని, నాలుగు నెలల వ్యవధిలోనే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించారని అనంతరం ఆయన మృతి చెందడంతో పనులు నిలిచిపోయాయని మళ్ళీ వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి హయాంలో పనులు వేగం పుంజుకోవడంతో తమ సోదరుడు దివంగత మంత్రి రెండవ విడత పనులను కూడా ప్రారంభించారన్నారు. హైలెవల్ కెనాల్ పనుల్లో వేగం తగ్గడానికి కారణం అప్పట్లో సరిగా భూసేకరణ పనులు జగరక, నష్టపరిహారం అందించక ఇలాంటివి జరిగాయన్నారు. తాను శాసనసభ్యునిగా గెలుపొందిన అనంతరం ఆరునెలల వ్యవధిలోనే భూసేకరణకు సంబంధించిన పనులను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఓ కొలిక్కి తీసుకువచ్చామన్నారు. త్వరలోనే భూసేకరణకు సంబంధించి రైతులు కోరిన విధంగా నష్టపరిహారం చెల్లించి పనులు చేపట్టేలా చూస్తామన్నారు. హైలెవల్ కెనాల్ పనులు పూర్తిచేయడంతో వారి ప్రాంతంసస్యశ్యామలమవుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో అవినీతికి తావులేకుండా 3.50లక్షల కోట్లు ప్రతి కుటుంబానికి సంక్షేమం అందజేస్తున్న వాలంటీర్లపై ఆరోపణలు చేసి ఎన్నికల సమయంలో వారి సేవలను అడ్డుకున్నారని, ఇలాంటివన్ని చూస్తే చంద్రబాబు నాయుడు మదిలో మళ్ళీ జన్మభూమి కమిటీలను తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఓట్లు వేయాలని జగనన్న ఇచ్చిన మాట తప్పరనే నమ్మకం ప్రజలందరికీ ఉందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు రుణమాఫీ , ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, ఇంటింటి మహాలక్ష్మి లాంటి 600పథకాలతో ప్రజలముందుకు వచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, మానిఫెస్టో తో ముందుకు వస్తున్న వారికి తగిన బుద్ధిచెప్పాలన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మంచి చేసిందని మంచి జరిగి ఉంటే మాత్రం వైసిపి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. వైసిపి మానిఫెస్టో ను ప్రజలందరూ విశ్వసిస్తున్నారని , ప్రతిపక్ష టిడిపి మానిఫెస్టోను కూటమి పార్టీలే నమ్మడం లేదని, ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుపై వేసి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్, నియోజకవర్గ బిసి నాయకుడు డాక్టర్ చిల్లారి ఆదిశేషయ్య, జిల్లా ఆర్‌టిఏ మాజీ సభ్యులు అంబటి కృష్ణారెడ్డి, వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు , జెసిఎస్‌కన్వీనర్ ఎస్.మోహన్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి మందా రామచంద్రారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ నాయకుడు కృష్ణప్రసాద్‌రెడ్డి, భీమవరం, బూదవాడ సొసైటీ చైర్మెన్‌లు ఎస్.మాధవరెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, మండల వైసిపి నాయకులు ఎం.లక్ష్మీరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, యు.శ్రీనివాసులురెడ్డి, బి.వెంకటేశ్వర్లురెడ్డి, ఎం.లక్ష్మీనరసయ్య, పెగళ్ళపాడు సర్పంచ్ ప్రణవి శ్రీనివాస్‌యాదవ్, స్థానిక వైసిపి నాయకులు కొండారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కోవూరులో మేడే వేడుకలు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కోవూరు బజార్ సెంటర్ నుంచి ఆర్అండ్బీ అతిథి గృహం వరకు శ్రమ జీవుల ప్రదర్శన ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం సీపీఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నేత ఎన్. రమణయ్య మాట్లాడుతూ ఈ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేశారన్నారు. అనంతరం ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన పలు గేయాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి విజయకుమార్, సీపీఐ చెర్లో పాలెం కార్యదర్శి శీనయ్య, సహాయ కార్యదర్శి పెంచలమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నేత కామేశ్వరరావు ఆధ్వర్యంలో జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి యస్థాని, సీపీఐ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో ఈ నెల 3వ తేది నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. స్థానిక ఆర్వో కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 133 మంది ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ నెల 3,4,5 తేదీల్లో ఈ హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. వీరందరికీ వారి వారి గృహాల్లోనే ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటికి మండలానికి ఒక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఒక డిప్యూటీ తహసీల్దార్ , ఇరువురు పోలీసులు, ఒక సీనియర్ అసిస్టెంట్, బీఎల్వోలు ఉంటారన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్లు కూడా వచ్చి ఈ ప్రక్రియను పరిశీలించుకోవచ్చన్నారు. మొత్తం ఈ ప్రక్రియ అంతా రహస్య ఓటు పద్ధతిలోనే జరుగుతుం దన్నారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు కూడా సహకరించాలన్నారు.

## ఓటుపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది ప్రధానమని, దీనిపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సక్రమంగా వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి పీవీ రత్నం తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు నందలగుంట గిరిజన కాలనీ ప్రాంతంలో స్వీప్ ప్రోగ్రామ్లో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా , నిజాయితీగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రధానంగా ఓటుపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎన్. రవిశంకర్రెడ్డి, కె. హరి, సీఆర్పీ మల్లేశ్వర్రెడ్డి, సీసీ రాజశేఖర్, తదితరులు ఉన్నారు. కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా , నిజాయితీగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి వెంకటరత్నం తెలిపారు.

## జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు గమనించి పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని అసెంబ్లీ అభ్యర్థిగా ప్రసన్నకుమార్రెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్లపరెడ్డి సోదరులు రజిత్కుమార్రెడ్డి, రాహేన్రెడ్డిలు బుధవారం వేగూరు పంచాయతీ పరిధిలోని సీతారామపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పనులు జరిగి ఉంటేనే తనకు ఓటు వేయమని చెప్పిన ఏకైక వ్యక్తి జగన్మోహన్రెడ్డి అని, అటువంటి ప్రభుత్వాన్ని మరలా ప్రజలు గెలిపించుకోవాలని ఈ సందర్భంగా రజిత్కుమార్రెడ్డి కోరారు. అదేవిధంగా తమ తండ్రి ప్రసన్న కుమార్రెడ్డి గత ఆరు పర్యారాలు కోవూరు నుంచే గెలుపొందారని, అభివృద్ధి పనులు ఊహించని విధంగా చేశారని, మరలా వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైసీపీ నాయకులు ఉన్నారు.

## బాల్య వివాహాలపై మరింత అవగాహన పెంచాలి



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలకు ఈ బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కార్యకర్త వారి వారి పరిధిలో ఉన్న ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేసుకుంటే ఏ విధమైన నష్టాలు, ఆరోగ్య సమస్యలు వస్తాయో తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయని సమాచారం వస్తే వెంటనే దానిని సూపర్వైజర్ దృష్టికి తీసుకురావాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం అంగన్వాడీ కార్యకర్త ఉద్యోగంలో ఒక భాగం అన్నారు. తల్లిదండ్రులు కూడా ఈ బాల్య వివాహాల విషయంలో పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సహకరించేలా దృష్టి పెట్టాలన్నారు. పెళ్లి జరగక ముందే ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఒకవేళ బాల్య వివాహాలు జరిగితే సంబంధిత ప్రాంతంలో ఉన్న ఐసీడీఎస్ కార్యకర్తలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చైతన్య వెల్ఫేర్ సొసైటీకి చెందిన శ్రీనివాసరావు బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో అరుణ, ఐపీపీఎస్ సమత, శైలా, ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన సూపర్వైజర్లు ఉన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మేడే దినాన్ని పురస్కరించుకుని మండంలంలోని అన్ని ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండంలంలోని అన్ని ప్రధాన కూడళ్లలో తోరణాలతో కలకలలాడాయి. స్థానిక బజార్ సెంటర్, మైథిలి సెంటర్ తదతర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం నాయకుడు శేషయ్య మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ఈసందర్భ:గా ఆయన పేర్కొన్నారు. ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు న్యాయవాది జెక్కా శేషమ్మ, నేతలు మల్లికార్జున్రెడ్డి, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, మణి , సత్తార్, సర్దార్, ఎస్కే బాబు, శంకరయ్య, ప్రభాకర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## సూపరింటెండెంట్ ఆబిదా బేగం కు ఆత్మీయ అభినందన సభ



**నెల్లూరు కార్పొరేషన్,మే 1,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థలో పట్టణ ప్రణాళిక విభాగం సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఆబిదా బేగం పదవి విరమణ అభినందన సభను స్థానిక కస్తూర్బా కళాక్షేత్రం సమీపంలోని బి.ఎం ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.పదవి విరమణ అభినందన సభకు ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ హాజరై ఆమె విధులు గురించి కొనియాడి ప్రత్యేకంగా అభినందించారు.కార్పొరేషన్ సీపీ దేవికుమారి మరో అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగంలో చాలా మంచిగా ఆమె బాధ్యతలను పూర్తిచేసేవారని కొనియాడారు.సెక్షన్ లో ఎప్పుడు నవ్వుతూ సహచర ఉద్యోగులు,సిబ్బంది మన్ననలను పొందరని తెలిపారు.అలాగే విశిష్ట అతిథిగా డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొని ఆమె చేసిన సేవలను కొనియాడారు.మున్సిపల్ కార్పొరేషన్ మినీస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు.నగరపాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నేతాధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులు,అధ్యక్షులు పి.శీనయ్య,మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ కార్పొరేషన్ అధ్యక్షుడు దద్దోలు చక్రపాణి,కార్యవర్గం సభ్యులు,ఉద్యోగులు,కుటుంబ సభ్యులు,మిత్రులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎఫ్టియూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు




**నెల్లూరు,మే1 ప్రభాతవార్త-విద్య :** ఏఐఎఫ్టియూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని స్థానిక జనశక్తి నగర్లో సిపిఐ ఎంఎల్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక టౌన్హాల్ రీడింగ్రూం లో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియూ రాష్ట్ర కార్యదర్శి కిషోర్బాబు మాట్లాడుతు 138 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో కార్మిక వర్గం సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాల విధానాన్ని వెనక్కి తీసుకుని 12 గంటల పని దినాన్ని చట్ట బద్దం చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికి రైతుకు గిట్టుబాటు ధర అందటం లేదన్నారు. రైతులు, కార్మికులు, కర్షకుల సమస్యలను పరిష్కరించకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టి బిజెపి పబ్బం గడుపుకుంటుందన్నారు. కార్మిక వర్గం సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా కూడా పనిచేయ్యాలన్నారు. అనంతరం స్థానిక సండే మార్కెట్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు శరవణ, పసుపులేటి యానాదయ్య, ఎల్ లక్ష్మీరెడ్డి, హాఫీజుద్దీన్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి రాగానే భూ హక్కు చట్టం రద్దు



**ముత్తుకూరు,మే1,ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూహక్కు చట్టాన్ని పూర్తి గా రద్దు చేస్తామని టిడిపి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వళ్లూరు పంచాయతీలో నిరాయపాడు, అర్జునవాడతోపాటు దమ్మాయపాలెంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.దమ్మాయపాలెం సీనియర్ నాయకులు పడాల నరసారెడ్డి చంద్ర మోహన్రెడ్డికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా సోమిరెడ్డిచంద్రమోహన్రెడ్డి మాట్లాడు తూ ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తున్నారన్నారు.కూటమి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలు ప్రజలకు మేలు చూకూరుస్తాయని ఇది ఆశాజనకంగా ఉందన్నారు. బీసీ, ఎ స్సీ, ఎస్టీలకు 50సంవత్సరాలకు 4వేల పెన్షన్,మహిళలు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం, వాలంటీర్లకు 10వేలు,జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు,చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి 15వేల రూపాయలు, ఇసుక ఉచితం,నిరుద్యోగ యువతకు నెలకి 3వేల చొప్పున నిరుద్యోగ వృద్ధి ,రైతులకు 20వేల రూపాయలు,బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.నియోజకవర్గంలో స్వచ్ఛందంగా వైసీపీని విడనాడి టిడిపిలో చేరుతున్నారని ఆయన అన్నారు.మీ అందరి చల్లని దీవె నలతో సర్వేపల్లిలో భారీ మెజార్టీతో గెలుస్తా నన్నారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్రెడ్డి,మునుకూరు రవికుమార్రెడ్డి,ఈదూరు రామ్మోహన్రెడ్డి, మునిరెడ్డి,మల్లికార్జునయాదవ్,మోడం రామచంద్రారెడ్డి,సుబ్బరామిరెడ్డి,పర్వతాల వెంకటేశ్వర్లు,పల్లికొండ సీనయ్య,తిరుమలశెట్టి సతీష్నాయుడు,దండు శ్రీనివాసులు,అక్కయ్యగారి ఏడకొండలు,బిజెపి నాయకులు కాకుటూరు రవీంద్రరెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు సంపత్కుమార్రెడ్డి,జనసేనపార్టీ అధ్యక్షులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



**ముత్తుకూరు,మే1,ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గానికి తమ జీవితాన్ని అంకితం చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించుకుంటామని సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు తిరుమలశెట్టి సతీష్నాయుడు అన్నారు.పార్టీ ఆదేశాల మేరకు కొత్తపల్లి రమేష్ శర్మ,విష్ణువర్ధన్రామ,పల్లాల రవి,ఆలిముత్తు,నాటారి నాగేంద్ర,చిన్న ఆధ్వర్యంలో ఇంటింట ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా సతీష్నాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలకు వస్తాయని,ఉద్యో అవకాశాలు, పరిశ్రమలు, ఉమ్మడి మ్యానిఫెస్టోలు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు.సోమిరెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### Format C-1
**FOR POLITICAL PARTY TO PUBLISH IN WEB SITE, NEWS PAPERS, TV DECLARATION ABOUT CRIMINAL CASES**

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011. (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and Address of Candidate : **Mekapati Raja Gopal Reddy,**
2-23 A, Bramhanapalli, Marripadu Mandal,
SPSR Nellore District.

Name of the Political Party : **Yuvajana Sramik Rythu Congress (YSRCP)**
Name of the Election : **APLA, 123-Udayagiri,**
Name of the State : **Andhra Pradesh.**

I, **Mekapati Raja Gopal Reddy,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Cr.No. | Sec of Law | Police Station | Present Status |
|---|---|---|---|---|
| 1. | Cr No.51/2015 Dated 13-04-2015 | Under Section 304 (A) IPC | Dagadarthi Police Station SPSR Nellore District | Pending |
| 2. | Cr No.184/2012 | Under Section 420, 452, 506 & Section 34 of IPC | II Town Police Station Nellore | Pending |
| 3. | Cr No.0289/2018 | Under Section of 482, 420 of IPC | Puttenahalli Police Station, Bengaluru, Karnataka | Pending |
| 4. | CC NI 10513/2022 | Under Section 138 and 142 of N.I. Act | VIII Metropolitan Magistrate Hyderabad | Pending |
| 5. | CC 51385/2015 | Under Section 138 and 142 of N.I. Act | Judicial Magistrate of 1st Class, Kovur | Pending |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. | Name of the court & Date (s) of orders | Description of Offences (s) & punishment imposed | Maximum punshment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd./- **MEKAPATI RAJA GOPAL REDDY**
MLA CONTESTING CANDIDATE, UDAYAGIRI -123
SPSR NELLORE DISTRICT.

### Format C-1
( for candidate to publish in Newspapers, TV )
Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name of the candidate : RAMIREDDY PRATAP KUMAR REDDY.,
(Opp Anjaneya swamytemple, Musunuru, Kavali, SPSR Nellore)
Name of political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
(Independent Candidates should write "Independent" here)
Name of Election : ASSEMBLY GENERAL ELECTION-2024
Name of the Constituency : 114 - KAVALI

I, RAMIREDDY PRATAP KUMAR REDDY (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

* (A) Pending Criminal Cases


| Sl. No. | Name of Court | Case No and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble Spl Court for trail of elected MP's and MLA's at Vijayawada | Crime No. 49/2019 of Kavali 1 Town PS, CC No.11/2022 | Charge Sheet Filed | Section 171 (C) , 188 r/w 34 IPC and 127 of RP Act. Infringement of Model code of Conduct |
| 2 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 36 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 3 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 37 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 4 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 54 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 5 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 55 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 6 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 38 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |
| 7 | The Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. | C.C.No. 39 of 2017 April_2014 | Charge Sheet Filed | Under Sec. 34 (a) and 37 (A) (3) of The AP Excise Act 1968 and Sec. 420, 487, 120 B, r/w 34 IPC. Spurious Liquor |

* (B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order (S) | Description of offence(s) & Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Not Applicable | Not Applicable |

**Sd/- RAMIREDDY PRATAP KUMAR REDDY**
**(114 KAVALI ASSEMBLY CONSTITUENCY)**


## విద్యా, ఉపాధి ,ఉద్యోగ కల్పన చంద్రబాబుతోనే ...కాకర్ల సురేష్



**జలదంకి,మే 1,ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ,విద్య,ఉపాధి,ఉద్యోగకల్పనలు చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపి ల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కొత్తపాళెం,సోమవరప్పాడు,కృష్ణాపాడు, బోయలపాడు,వేములపాడు,కొదండ రామాపురంలో నిర్వహించారు.ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలు కాకర్ల కు ఘన స్వాగతం పలికారు.పూలవర్షం,డప్పు వాయిద్యాలు,బాణా సంచా పేల్లుళ్ళ మధ్య ప్రచారం కోళాహాళంగా సాగింది.వీధుల వెంట ఆయన అందరిని పలకరిస్తు ముందుకు సాగారు.ఈ సందర్భంగా పలువురు వైసిపి నుంచి తెలుగుదేశం గూటికి చేరారు.వారికి పార్టీ కండువాలను కప్పి కాకర్ల సురేష్ సాదరంగా ఆహ్వానించారు.అందరికి పార్టీ అండగా ఉంటుందని భరోషా ఇచ్చారు.జగన్ ఏళుబడిలో రాష్ట్రం అన్ని విధాల ఆధోగతి పాలైందనీ ,రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పీటం అధిరోహిస్తేనే తిరిగి గాడిలో పడుతుందనీ తెలియజేశారు.ఈ కార్యక్రమములో సోమవరప్పాడు నాయకులు చేవూరి.జనార్ధన్రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ పులిగుంట మధురెడ్డి,నాయకులు పూనూరు భాస్కర్రెడ్డి,వంటేరు జయచంద్రారెడ్డి,మందపల్లి మాల్యాద్రి,పచ్చా పెంచలనాయుడు,పచ్చా మనీషా చౌదరి,మునగాల తిరుమలరెడ్డి ,వెంకటేశ్వర్రెడ్డి,గోసల సుధాకర్ రెడ్డి,శ్రీనివాసులురెడ్డి,వెంకటరామిరెడ్డి,వెంకటరమణారెడ్డి,బాబుల్రెడ్డి,నర్సారెడ్డి,కోటా కృష్ణారెడ్డి,మద్దూరి శ్రీనివాసులురెడ్డి,త్యాలప్రోలు పెంచలయ్య,బీజేపి,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**బుచ్చి మే 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట కార్మికులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల బుచ్చి టౌన్ లైన్‌మెన్లు పిసి మస్తాన్, చిన్నయ్య, నాగేశ్వరరావు, వెంకటరమణయ్య, వినోద్, ఖరి ముల్లా, డేనియల్‌బాబు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. స్వీట్లు పంపిణి చేశారు.

## నవరత్నాలతో పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వం మనదే



**నెల్లూరు రూరల్, మే 1, ప్రభాతవార్త :** 2019 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో 99 శాతం పూర్తి చేయడం జరిగిందని, అప్పటి సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి గడపకు చేరిందని, అదే స్ఫూర్తితో పేద ప్రజలకు మరింత సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ఉందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు చెప్పారు. సిఎం జగనన్న ప్రభుత్వం సమసమాజ అభివృద్ధికి మరింత తోడ్పాటును అందించే విధంగా విద్య, వైద్య, వ్యవసాయం, మహిళ సాధికారత రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆదాల హిమబిందు చెప్పారు. ఈ మేరకు ఆమె బుధవారం రూరల్ నియోజకవర్గంలోని 17వ డివిజన్‌లో పలు ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ సుధాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిలకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ఆదాల హిమబిందుకు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో ఆదాల హిమబిందు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌లో రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు పాముల రమణయ్య, నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ, సునంద, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు విన్



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం :** చంద్రబాబు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలతో నిన్నటితోనే గెలిచాడని, మరలా మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టోతో వరల్డ్‌కప్‌తో కొటబోతున్నాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె సింధూర తెలిపారు. బుధవారం నగరంలోని 44వ డివిజనులోని పలు ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర ధరలు బారీగా పెరిగిపోవడంతో పేద, నిరుపేదలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని మహిలల కోసం ఏడాదికి ఉచితంగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అందచేయనున్నాడన్నారు. అలాగే పెట్రోలు, డీజల్ ధరలు పెరిగాయని, వాటిని కూడా అధికారంలోకి రాగానే తగ్గిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులందరికీ ఖచ్చితంగా 1వ తారీఖున జీతాలు అందించడం జరగుతుందన్నారు. వాలంటీర్లకు రూ. 10వేలు వేతనాలు, సీఎం అయిన వెంటనే తొలి సంతకం డీఎస్సీ మీద సంతకం పెడతానని హామీ ఇచ్చాడన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి 20లక్షల ఉద్యోగాలు అందిస్తామని చంద్రబాబు అన్నారని తెలిపారు. 2014 నుంచి 19వరకు నారాయణ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లేసి నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలన్నారు.

## పేదల అభ్యున్నతి విస్మరించిన వైసీపీ



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం :** జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలు ఇంకా నిరుపేదలుగా మిగిలిపోయారని, వారి అభ్యున్నతిని వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని తెలుగుదేశం పార్టీ నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె షరణి ఆరోపించారు. బుధవారం నగరంలోని 9వ డివిజనలో షరణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచకపాలన సాగిస్తున్నాడన్నారు. ప్రజలు ఆ హింసలను తట్టుకోలేక వైసీపీని గద్దెదించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళల అభ్యున్నతి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి చేయూత అందిస్తామన్నారు. 2014 నుంచి 19వరకు నగరంలో జరిగిన చరిత్రలో ఇప్పటి వరకు జగరలేదన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నగర ఎమ్మెల్యేగా నారాయణ, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపిస్తే, నగరం ఎన్నడూ ఊహించనంత అభివృద్ధి చేస్తారని ఆమె తెలిపారు.

## నిబంధనలను ఉల్లంగిస్తున్న శ్రీచైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు,మే1 ప్రభాతవార్త-విద్య :** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించి ఒకే ఎడు ్కేషనల్ ట్రస్టు పేరుమీద ఒకేసారి నెల్లూరు నగరంలో 5 నూతన పాఠశాలలను ప్రారంభించనున్న శ్రీచైతన్య పాఠశాలల యాజమాన్యంపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా అన్ ఎయిడెడ్ పాఠశాలల అసోసియేషన్(అపుస్మా) అధ్ యక్షులు నేలనూతల శ్రీధర్ డిమాండ్ చేశారు. జిల్లాలో కార్పోరేట్ విద్యావ్యవస్థయొక్క విపరీత దోరణిని ఎండగడుతూ శ్రీచైతన్య యాజమాన్యంపై చర్యలుతీసుకోవానలి డిమాండ్‌చేస్తూ అపుస్మా ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నాందోళణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రీచైతన్య యాజమాన్యం నగరంలో అనేక విద్యాసంస్థలను ఒలంపియాడ్,ఇంటరే ్నషనల్ పేరతో అనుములు లేకుండా ప్రారంభించారని ఆరోపించారు. ఆయా పాఠశాలలకు అనుమతులు లేకుండానే ఇంటింటికి తిరిగి అడ్మిషన్స్ చేస్తున్నారని, ఆయా పాఠశాలలక పక్కనే ఉన్న అన్ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేస్తు తమ పాఠశాలలకు నష్టం చేకూరుస్తున్నారన్నారు. ఈ విషయమై గతంలో నే తాము ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని, ప్రస్తుతం ఒకే ట్రస్టు పేరుతో 5 నూతన శాఖలను ప్రారంభించటం దారుణమన్నారు. ఈ సంఘటన పూర్వాపరాలు అధికారులకు తెలిసినా వాటిని ఆపకుండా చోద్యం ధ్వజమోత్తారు. అధికారుల అలసత్వంతో తమ బడ్జెట్ పాఠశాలలు తీవ్రంగా నష్టపోతున్నాయని దీనిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. నిబంధలను పాటించని పాఠశాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్రీచైతన్య యాజమాన్యం నూతనంగా వివిధ పేర్లతో ప్రారంభించేందుకు సిద్ధమైన 5శాకలను అనుమతులు ఇవ్వకూడదని, అన్నీ పరిశీలించి తమకు న్యాయం చేయ్యాలని కోరారు.అనంతరం ఈ మేరకు వినతిపత్రంను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి.సుబ్బారెడ్డి, గౌరవ సలహాదారులు ఎం.శౌరెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటరమణయ్య, కోశాధికారి పివి.కృష్ణారావు, ఉపాధ్యక్షులు రామమెహన్‌రెడ్డి, నాయకులు వెంకటాద్రి, రమేష్‌బాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు రెడ్లు డ్రామాలాడుతున్నారు



**కావలి రూరల్, మే 1 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో వైసిపి, టిడిపి రెడ్ల అభ్యర్థులు ఏకమై డ్రామాలాడుతున్నారని, పగలంతా తిట్టుకుంటారని రాత్రులు ఒకటవతారని కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ మండిపడ్డారు. కావలి రూరల్ మండలంలోని ఆర్‌సిపాళెం, కొత్తపల్లి, సిరిపురం, నారాయణపురం, చలంచర్ల, పేర్ల వారిపాళెం, లక్ష్మీపురం, సర్వాయపాళెం, అలిగుంటపాలెం, లింగంగుంట, రామచంద్రాపురం, పెద్ద హరిజనవాడ, తాళ్ళపాళెం, జుగుంటపాలెం, కోటడవి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో పసుపులేటి సుధాకర్‌కు స్థానికులు పెద్ద సంఖ్యలో ఘనస్వాగతం పలికారు. అనంతరం పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. తనకు ప్రజల్లో అపూర్వ ఆదరణ వస్తుందన్నారు. గాజు గ్లాసు గుర్తు కేటాయించిన గంటల వ్యవధిలోనే ప్రజల్లోకి గుర్తు వెళ్లిపోయిందన్నారు. కావలిలో ఇద్దరు రెడ్లు పగలంతా తిట్టుకుంటూ రాత్రులు మాట్లాడుకుంటున్నారన్నారు. ఇద్దరు కలిసి ఒకే లారీలో మద్యం కొనుగోలు చేసి దాచిపెట్టారని ఆరోపించారు. తాను వద్దన్నా కూడా తనకు ఇద్దరు గన్మెన్లను ఇస్తామని పోలీసులు చెబుతున్నారన్నారు. ప్రజల్లో తిరిగే తనకు గన్మెన్లు ఎందుకని ప్రశ్నించారు. ప్రజల్లో తనకు ఆదరణ అపూర్వంగా వుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా తమ ఇంటి బిడ్డ వస్తున్నాడని అంటూ ఆశీర్వదిస్తున్నారన్నారు. ఖచ్చితంగా కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ది చేసి తీరుతానని పసుపులేటి సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత స్పోకన్ ఇంగ్లీషు క్లాసులు ప్రారంభించిన సంయుక్త సేవా సంస్థ




**కావలి రూరల్, మే 1 ప్రభాతవార్త :** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సభ్యులు డాక్టర్ కె.ఆనంద్‌కుమార్, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్. ప్రసాదరావు, అళహరి రామకృష్ణ, యం.క్రిష్ణకిశోర్ల సహకారంతో ఉచిత స్పోకన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా ఇప్పటికే ఉచితంగా కుట్టుశిక్షణ, కంప్యూటర్ శిక్షణ ద్వారా 300 మందికి పైగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రస్తుతం వేసవిలో పిల్లలు బయట తిరగకుండా వుండేందుకు ఉచిత స్పోకన్ ఇంగ్లీషు క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ కె.ఆనంద్‌కుమార్, యం.వి.యన్.ప్రసాదరావు, అళహరి రామకృష్ణ, యం.క్రిష్ట కిశోర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. స్పోకన్ ఇంగ్లీషు శిక్షణా గురువు మార్కస్ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో ప్రతి రోజు వచ్చి కోర్సు పొందాల న్నారు. ఇంగీషు నేర్చుకోవడం చాలా సులభమన్నారు. ఇప్పుడు వున్న పరిస్థితులలో ఇంగ్లీషు ఎంతో అవసరమన్నారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ఏర్పాటు చేసిన సంయుక్త సేవా సంస్థ వారిని, దాతలను అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు స్పోకన్ ఇంగ్లీషు కోచింగ్ పెడదామని తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన డాక్టర్ కె.ఆనంద్‌కుమార్,యం.వి.యన్.ప్రసాదరావు, అళహరి రామకృష్ణ, యం.క్రిష్ట కిశోర్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ తీసుకుంటున్న 50 మంది పిల్లలకు ఉచితంగా నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్‌కుమార్ అమ్మ కానూళ్ళ, రమాదేవి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుజాత, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ యం.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వేషదారణలో ప్రచారం నిర్వహించిన రామిరెడ్డి కృష్ణారెడ్డి



**కావలి రూరల్, మే 1 ప్రభాతవార్త :** కావలి వెంగాయగారిపాళెంలో జిల్లా రైతు సంఘం నాయకులు రామిరెడ్డి కృష్ణారెడ్డి బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి వేషదారణతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కావలి నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామిరెడ్డి కృష్ణారెడ్డికి వెంగాయగారిపాలెంలో ప్రజలు మేళతాళాలు, భారీబాణాసంచాతో, పూలవర్షం కురిపిస్తూ భారీ స్వాగతం పలికారు.మహిళలు వీరబ్రహ్మేంద్రస్వామి వేష ధారణలో వున్న కృష్ణారెడ్డికి హారతులు పట్టి దిష్టి తీశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపా ధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, సీనియర్ టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్ తదితరులు మాట్లాడారు. కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు అఖండ విజయం సాధించాలని తెలిపారు. ఈ జిల్లా, కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిం చాలంటే టిడిపి అభ్యర్దులను గెలిపించాలన్నారు.వీరబ్రహ్మేంద్రస్వామి అవతారంలో కావలి కనకపట్నం అవుతుందని బ్రహ్మంగారు చెప్పినట్లు రామిరెడ్డి కృష్ణారెడ్డి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించుకొని ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల శ్రీనివాసులు, జయప్రసాద్, జయసుధాకర్,వెంగాయగారిపాలెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ నున్నా మురళి టిడిపిలో చేరిక



**కావలి, మే 1 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 28వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్, కాపు నాయకుడు నున్నా మురళిఆ పార్టీకి రాంరాం చెప్పి బుధ వారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కావలి ఎన్డీఏకూటమి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆయనకు టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీఇచ్చారు. నున్నా మురళి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నచ్చి ప్రజలకు మేలు జరుగుతుందని భావించి టిడిపిలో చేరానన్నారు. కావలిని అభివృద్ధి చేయగల సత్తా ఒక్క కావ్య కృష్ణారెడ్డికే వుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచరుడు వల్లెపు కిషోర్ టిడిపిలో చేరిక



**కావలి, మే 1 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, కావలి పట్టణ వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు, 32వ వార్డు నేత వల్లెపు కిషోర్ వైసిపికి గుడ్‌బై చెప్పారు. బుధవారం కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వల్లెపు కిషోర్ వైసిపిని వీడి టిడిపిలో చేరారన్న ప్రచారం తీవ్ర చర్చనీయాంశమైంది. వల్లెపు కిషోర్‌కు టిడిపి కండువ కప్పి కావ్య పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వల్లెపు కిషోర్ మాట్లాడారు. 2019లో ప్రతాప్‌రెడ్డి విజయానికి కృషి చేశానన్నారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యే పనితీరుపై విరక్తి చెందిన నాయకులు, ప్రజలు ఒక్కొక్కరుగా వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నారన్నారు. రానున్న పది రోజుల్లో వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు వుంటాయన్నారు. కావలి అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని(కావ్య కృష్ణారెడ్డి) గెలిపించేందుకు టిడిపిలో చేరడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యేకు ఈ ఎన్నికలలో భారీ షాక్ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేత మెట్టుకూరి అమరజీవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ



**కోవూరు, మే1 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం రెండవ విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల పరిశీలకులు నితిన్ సింగ్ బదారియా పర్యవేక్షణలో కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ నిర్వహించారు. స్థానిక ఆర్వో కార్యలయంలో ఉరాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈ రెండవ విడత ఈవీఎం ర్యాండమైజేషన్ కార్యక్రమం చేపట్టారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలకు ఆన్‌లైన్ ప్రక్రియను ర్యాండమైజేషన్ ఏసి కేటాయించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఎన్టీయే కూటమి అభ్యర్థి నారాయణని గెలిపించండి



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ, జనసేన, బీజేపీల ఎన్టీయే కూటమి తెలుగుదేశం పార్టీ నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, నెల్లూరు ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ అభ్యర్థించాడు. బుధవారం నగరంలోని 46వ డివిజనులో యశ్వంత్ సింగ్ నారాయణకి మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 19వరకు నగరాన్ని ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చిన నారాయణే దక్కుతుందన్నాడు. దానిని దృష్టిలో ఉంచుకుని నారాయణని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన అభ్యర్థించాడు. ఈ ప్రచారంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అనికేపల్లి పంచాయతీకి చెందిన 17 కుటుంబాలు టీడీపీలోకి



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం :** సర్వేపల్లి నియోజకవర్గంలోని అనికేపల్లి పంచాయతీకి చెందిన 17 కుటుంబాలు, బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, సర్వేపల్లి నియోజకర్గ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో, సోమిరెడ్డి తనయుడు రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ ఆయన పసుపు కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. చేరిన వారిలో మోచర్ల సురేష్, కాకి మాధవి, శ్రీపతి నిర్మలమ్మ, దారా జయమ్మ, పట్నం కళ్యాణి, బదానపురి నరసయ్య, శీనయ్య, వెంకటేశ్వర్లు, నలబాయి, అచ్చెమ్మ, బదానపురి సంపూర్ణమ్మ, పట్నం రాఘవ, దారా లక్ష్మమ్మ, గున్నం వెంకమ్మ, రమణమ్మ, నగిరిపాటి రమలు ఉన్నారు.

## తమ అధినేతను తూలనాడితే ఉపేక్షించేది లేదు




**నెల్లూరు,మే1 ప్రభాతవార్త-విద్య :** గతంలో కాపు కులాని ఉద్ధరిస్తామని బాకాలు ఊదుకుని, స్వలాభాల కోసం ప్రస్తుతం అధికార వైకాపా పార్టీలోచేరి తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై కొందరు కాపు నాయకులు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, అటువంటి కోవరు ్టనలు తాము ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక సుబేదారుపేటోలని జనసేన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు కాపు నాయకులను ఉద్దరిస్ా ్తమని , కాపు సంక్షేమం తమతోనే సాధ్యమని, అనేక మంది నాయకులు కులస్తులను నమ్మించారని, తీరా చూస్తే వారి స్వార్థం కోసం వైకాపాలో చేరి నమ్మిన వారిని నట్టేట ముంచారన్నారు. అంటువంటి నీతి లేని వారు తమ అధినేతపై విమర్ధలను చేయటం విడ్డూరంగా ఉందన్నారు. జూన్4న ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే వారికి తిలోదికాలు వదిలేందకు పెద్దలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే జిల్లాలో ఒకరిద్దరూ పార్టీని వీడి అధికార వైకాపాలో చేరినంత మాత్రాన జిల్లాలో జనసేన లేకుండా పోయిందని వైకాపా నాయకలు విజయసాయిరెడ్డి పగటి కలలు కంటున్నారని వారి చిలక జోస్యం సరిగ్గా లేదన్నారు. మెగా అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు అందరూ కలిసి కట్టుగానే కూటిమి గెలుపుకోసం కష్టపడుతునా ్నమన్నారు. రానున్నది ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వైకాపాను భూస్ా ్థపితం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నెల్లూరు నగరంలో కూటమి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఏ ప్రాంతంలో పర్యటించిన ప్రజలు దేవుని ఉత్స వాలకు వచ్చిన చందంగా స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేని వైకాపా శ్రేణులు తమపై అర్థంలేని ఆరోపణలను చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాగే కోవూరులో ఎమ్మెల్యే ప్రసన్న ఓటమి భయంతో పిచ్ి్చ పిచ్చిగా మాట్లాడుతున్నారని, 175కి 175 కాదు ముందు కోవూరు సీటును కాపాడుకోవాలని హితవు పలికారు. నెల్లూరు రూరల్‌లో కూడా శ్రీదర్‌రెడ్డి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. ఎవరెన్ని కుయూక్తులు పన్నినా , ఎన్ని కుట్రలు చేసినా రానున్నది కూటమేనని ప్రజలు తమను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికల ఫలితాల తర్వాత ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి గర్వభంగం కలగటం తథ్యమన్నారు. అఅనంతరం చిలకజోస్యంతో విజయసాయిరెడ్డి వాఖ్యలపై వినూతన రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో

## వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి



**కావలి, మే 1 ప్రభాతవార్త :** వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ వైద్యుడు, కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. బుధవారం కావలి ఆర్టీసి బస్టాండ్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డిబిఎస్ కళాశాల యాజమాన్య సహకారంతో మంచినీటి చలివేంద్రాన్ని డాక్టర్ బెజవాడ ప్రారంభించారు. వేసవిలో మంచినీరు ఎక్కువుగా సేవించాలన్నారు. కూల్‌డ్రింక్స్‌కు బదులుగా మజ్జిగ, తాజా పండ్ల రసాలు మాత్రమే తీసుకోవాలన్నారు. అత్యవసరమైతేనే ఎండలో బయటకు గొడుగు, టోపీ లేక తువాల్ ధరించి రావాలన్నారు. చలివేంద్రం ప్రారంభ సమయంలో 50 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, డిబిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు దాకారపు రవిప్రకాష్, కె.హరినారపరెడ్డి, గాదిరాజు మురళీకృష్ణ, వేణుగోపాలరావు, బి.ఎస్.ప్రసాద్, ఐ.రాజశేఖర్, మధుసూదన్‌రెడ్డి, సి.హెచ్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులంలో ప్రవేశానికి లాటారీ ద్వారా ఎంపికలు



**రాపూరు,మే1ప్రభాతవార్త :** 2024..25 విద్యా సంవత్సరానికి సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న గిరిజన గురుకులాలలో 3వ తరగతి మరియు బ్యాక్ లాగ్ ఖాళీలను 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు లాటరీ విధానం ద్వారా ఎంపిక చేయనున్నట్లు రాపూరు గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ క్రిష్టియానా జేమ్స్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతిలో గిరిజనులకు 31 సీట్లు, ఎస్‌సీలకు 5 సీట్లు, బిసిలకు 2 సీట్లు,ఓసిలకు ఒక సీటు వుందన్నారు. ఎఐక్యూ నందు ఒక్క సీటు చోప్పున మొత్తం 40 సీట్లు ఖాళీగా వున్నాయన్నారు. 4వ తరగతిలో 38 సీట్లు,5వ తరగతిలో 31 సీట్లు,6వ తరగతిలో 29 సీట్లు, 7వ తరగతిలో 5 సీట్లు, 9వ తరగతిలో ఒక్క సీటు కేవలం ఎస్‌టీలకుమాత్రమే వుందని తెలిపారు. గురుకులంలో చేరదలచిన విద్యార్థినీలు ఈ నెల 20 వ తారీఖు లోపుల రాపూరులోని గిరిజన బాలికల గురకుల పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## విజయకుమార్‌కి శుభాకాంక్షలు తెలిపిన విజయన్

**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ విజయకుమార్‌రెడ్డి, తిరుపతిలో పదవీ విరమణ చేశాడు. విజయకుమార్ స్వగ్రామమైన నెల్లూరుకి విచ్చేశాడు. ఈ సందర్భంగా బుధవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న విజయకుమార్ నివాసానికి, విద్యుత్‌శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్ చేరుకుని ఆయనకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందచేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపాడు. ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె రాఘవేంద్రం పాల్గొన్నారు.

## ఎన్డీఏ గెలిస్తే మహిళలకు పెద్దపీట



**మనుబోలు, మే1, ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎన్డీఏ కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కుమారుడు రాజగోపాల్‌రెడ్డి, ఆయన కోడలు శృతిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని గురివిందపూడి గ్రామంలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి అరుంధతి వాడ వద్ద కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నాశిరకం మద్యం ప్రభుత్వ దుకాణాల్లో అమ్ముతూ అనేక మంది ప్రజల ఆరోగ్యాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేస్తున్నారని ఆరోపించారు. అమ్మఒడికి ఎంత మంది ఉన్నా రూ.15వేలు ఇస్తామని చెప్పి ఒక్కరికి ఇస్తూ దానిలో రూ.2వేలు కోతపెట్టి స్కూల్‌మేనేజ్‌మెంట్‌కు ఇస్తున్నట్లు చెప్పడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, చదువుకున్న బాలికలకు రూ.15వేలు, 18–49ఏళ్ల మహిళలకు సంవత్సరానికి 18వేలు, రైతులకు పెట్టుబడి నిధి రూ.20వేలు, నిరుద్యోగ బృతి రూ.3వేలు, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నా తండ్రి చంద్రమోహన్‌రెడ్డి 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేకుండా గెలిచిన, ఓడినా ప్రజల పక్షాన పోరాటం చేశారని దేగపూడి, బండేపల్లి కాలువ కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్నాడని రాజగోపాల్‌రెడ్డి వివరించారు. మీ కోసం పోరాడిన మా తండ్రికి ఒక్క ఓటు వేసి గెలిపించాలని ప్రాధేయపడ్డారు. సోమిరెడ్డి కోడలు శృతిరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మోసపు మాటలు నమ్మవద్దని, నాశిరకం మద్యం ఇచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీకి ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా రాజగోపాల్‌రెడ్డి, శృతిరెడ్డి ఓచూరమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. చెన్నూరు సుధీర్‌రెడ్డి, సర్వేపల్లి శివకుమార్, మోమిడి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇద్దరికి ఘన స్వాగతం లభించింది. పలు చోట్ల శృతిరెడ్డికి, రాజగోపాల్‌రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలు వేశారు. గ్రామంలో ప్రచారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అపూర్వ స్పందన కనిపించింది. ఆ గ్రామ టీడీపీ నాయకులు అన్నారెడ్డి సుబ్బారెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, ఎం.చిన్న మస్తానయ్య, నాగరాజు, మోమిడి సుబ్బయ్య, చిన్నయ్య, ఓచూరయ్య, ఎం.చిన్న, మోమిడి చిన్న, తాటిపర్తి హనుమ, వాకా మోహన్, మల్లి నర్సయ్య, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి ఎం.రామమూర్తిరెడ్డి, తిరుపతిపార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, వర్ధినేని మస్తాన్‌నాయుడు, వడిచెర్ల వెంకటరమణారెడ్డి, కరియావుల మధునాయుడు, కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, బండికట్టు రవి, బోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ టిడిపికి భారీ షాక్



**నెల్లూరు రూరల్, మే 1, ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి షాక్ తగిలింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగినేని శ్రీహరి నాయుడు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. మంగళవారం ఆయన 33వ డివిజన్ ఇంచార్జి బెజవాడ మేఘనాథ్ సింగ్‌తో కలిసి వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తన మద్దతును ప్రక టించారు. రానున్న ఎన్నికల్లో మనస్ఫూర్తిగా రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయానికి కృషిచేస్తానని ఈ సందర్భంగా గంగినేని శ్రీహరినాయుడు తెలియజేసారు. అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ టిడిపి నాయకుడు గంగినేని శ్రీహరి నాయుడును మనస్ఫూర్తిగా అభినందిస్తూ వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానిస్తున్నానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్టీలో చేరిన శ్రీ హరి నాయుడుకి గౌరవప్రదమైన ప్రదమైన ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు సముచితమైన స్థానం కల్పించి, అన్ని విధాల అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గంగినేని శ్రీహరి నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీని వీడి మ చ్ఛశివ, తాడిపత్రి రాంకుమార్ తదితరులు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసి పిలో స్వచ్ఛందంగా చేరారు. అశోక్ దాస్, గాలి మోపే, శ్రీనివాసులు, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు ఉన్నారు.

## పేదవాడికి పెత్తందారుల మధ్య జరిగే యుద్ధం :మంత్రి కాకాణి



**వెంకటాచలం మై 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో పేదవాడికి పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధంలో పేదవాడిని గెలిపించాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.మండల పరిదిలోని ఈదగాలి,తాటిపర్తి గ్రామంలో బుదవారం మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు మూడు పార్టీలు ఏకమైన ప్రజలు పేదవాడి పక్షాన నిలుస్తారన్నారు.ప్రతి పేదవాడికి నేరుగా రాజకీయలతో సంబందం లేకుండా పధకాలను తమ ఖాతాలో జమ చేశారన్నారు.ఈదగాలి గ్రామంలో పూర్తి స్ధాయిలో మౌళిక వసతులు ఏర్పాటు చేశామ న్నారు.వేమారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి,సహకారంతో గ్రామంలో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు.సోమిరెడ్డిహాయంలో నీరు చెట్టు,రైతు రధం,నకలీఎరువు లు,విత్తనాలు,దాన్య కొనుగోల్లో అవనీతి అక్రమాలకు పాల్పడి రైతులకు తీరని అన్యాయం చేశారని తీవ్ర స్ధాయిలో సోమిరెడ్డిని విమర్శించారు.ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా సర్వేపల్లి ప్రజలు అశీస్సులు నిండుగా ఉన్నాయని సర్వేపల్లిలో వైసిపి జెండా ఎగుర వేస్తామన్నారు,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి ఆద్వర్యంలో అడుగునా కాకాణికి ప్రజలు బ్రహ్మరధం పట్టారు.తాటిపర్తిపాళెంలో సర్పంచ్ గుమ్మా ప్రసన్న,మోహన్ ఆద్వర్యంలో మహిళలు గుమ్మడి కాయలతో,పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.

## సోమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక




**వెంకటాచలం మే 1 ప్రబాతవార్త** కసుమూరు,కంటేపల్లి గ్రామాలు నుంచి అదిక సంఖ్యలో వైసిపి నుంచి టిడిపి పార్టీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.పార్టీలో చేరిన యువతకు సోమిరెడ్డి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయడుతోనే సాద్యం అన్నారు.సర్వేపల్లిలో జరిగన అవనీతి అక్రమాలను తరిమి కోట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.అందరు కలిసి కట్టుగా పనిచేసి 13న జరిగే ఎన్నికలో సైకిత్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈకార్యక్రములో మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,రవేష్,తదితరులు పాల్గోన్నారు.

## 19వ వార్డులో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, మే 1 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 19వ వార్డులో టిడిపి కార్యాలయాన్ని ఎన్డీఏ కూట మి కావలి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి బుధ వారం ప్రారంభించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఏగూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వార్డులో ప్రజలు కావ్యకు ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువాలతో, పూలబొకెలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మె ల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో సస్య శ్యామలం చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి చోటివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, షేక్ మస్తాన్, సయ్యద్ కరీముల్లా, డి.వి.రమణయ్య, వెంకటేశ్వరరెడ్డి, కాలేషా,శాంతికుమార్, దావులూరి దావీదు, పఠాన్ అమీర్‌ఖాన్, సయ్యద్ జిలాని, సయ్యద్ సుభాని, షేక్ జాఫర్, ఎ.విజయ, యం.సుప్రజ, జంబు, జీవరత్నం, శ్రీను, శిఖరం వెంకటేశ్వర్లు, షేక్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాయమాటలకు మోసపోతే భవిష్యత్ అంధకారమే !



**కావలి, మే 1 ప్రభాతవార్త** కావలి ప్రాంతాన్ని అరాచకాలకు, గంజాయికి కేంద్రంగా మార్చిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాయమాటలకు మోసపోతే భవిష్యత్ అంధకారమవుతుందని ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణంలోని 29,31వ వార్డులలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కావ్య విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆయన ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపిగా వేమిరెడ్డిని గెలిపించాలని కావ్య ముకుళిత హస్తాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలు కూడళ్లలో మాట్లాడారు. బాపూజీనగర్‌లోని ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజిలను ఎమ్మెల్యే అయిన వెంటనే నిర్మిస్తామన్నారు. సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. అభివృద్ధి ఆలోచన లేని ధనదాహం వున్న ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి సాధించాడని ప్రశ్నించారు. పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట ఈ ప్రాంతమన్నారు. 2014,19లలో గెలిచిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చేసిందేమి లేదన్నారు. దోచుకోవడం, దాచుకోవడంపైనే ఎమ్మెల్యే శ్రద్ధ తప్ప అభివృద్ధి చేయడంలో లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్ తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్ళలో ఎమ్మెల్యే ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఎమ్మెల్యే మాయమాటలకు మోసపోయి గెలిపిస్తే దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయన్నారు. వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ప్రజలపై ఎంతైనా వుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్‌డిఏ కూటమి మ్యానిఫెస్టోతో ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరిస్తాయన్నారు. ఈ ప్రాంతంలో టిడిపి పాలనలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎంపిగా వేమిరెడ్డిని గెలిపించి అభివృద్ధికి చోటివ్వాలన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిజెపి రాష్ట్ర నేత కందుకూరి వెంకట సత్యనారాయణ, బిజెపి నేతలు సి.వి.సి.సత్యం, అంచిపాక కమల, కుట్టుబోయిన బ్రహ్మానందం, మందా కిరణ్, కంచర్ల మురళీకృష్ణనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బాసాయి విఠల్, టిడిపి నేతలు మంచాల ప్రసాద్, మక్కిన హరిబాబు,దామా మాల్యాద్రి, గంగినేని వెంకటేశ్వర్లనాయుడు, తటవర్తి వాసు, సూరే మదన్‌మోహన్‌రెడ్డి, కండ్లగుంట మధుబాబునాయుడు,తటవర్తి రమేష్, కర్ణ ప్రభాకర్, బొట్లగుంట హరిబాబు, విశ్వశాంతి రమణయ్య, జెజి నాయుడు,శారద, ఆంజనేయులు, బట్టేపాటి అశోక్, గొట్టిపాటి అశోక్, గుత్తా వెంకటేశ్వర్లు, తాళ్ళూరి రమణయ్య, ఆశా రామమోహన్, మద్దులూరి హరికృష్ణ, వెల్లంకి సురేష్, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో గ్రామ సమస్యలు తీర్చే దిశగా : వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు మే 1 ప్రభాతవార్త** : తెలుగుదేశం ప్రభుత్వం, సామాన్యుల.. ప్రభుత్వం., సంక్షేమం – అభివృద్ధి సమపాలల్లో, సమర్థవంత చేసే ఏకైక నాయకుడు, చంద్రబాబు నాయుడు అని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని, పల్లెలను... పట్టణాలుగా చేసుకోవచ్చునని కోవూరు ఉమ్మడి ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. కొడవ లూరు మండలం, రామన్నపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో బుధవారం స్థానిక నాయకులతో కలసి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామా నాయకులు, గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేదని తెలిపారు. పార్టీ అధకారంలోకి వస్తే, ఖచితంగా పార్లపల్లి వచ్చే, ఆర్టీసి బస్సును, ఈ గ్రామానికి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రజల ప్రభుత్వం అని వెల్లడించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించాల అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారింటీ "లోని సంక్షేమ పథకాలను అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాక నియోజకవర్గంలో ఎక్కడకి వెళ్లినా త్రాగు నీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాక డ్రైనేజ్ సరిగా లేదన్నరు. ఒక్కొక్క చోట, వీది దీపాలు లేకుండా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. రాజకీయం అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తీర్చే విధంగా ఉండాలే తప్పా, ప్రజలను ఓటు కోసం ప్రజలను మోసగించకూడదు అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇఫ్‌కో సేజ్ పరిశ్రమలను మండలంలో తీసుకోచ్చి, తద్వారా నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉద్యోగ అంకాశాలు కల్పించాలన్నది అయన కల అని అన్నారు. కాబట్టి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినిగా నన్ను గెలిపించాలని కోరారు. మీ ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరేంద్రరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోడూరు సుధాకర్‌రెడ్డి, యాల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, మిక్కిలింపేట గ్రామ సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, చెక్కా మధన్‌మోహన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## విఆర్సీ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన నారాయణ, అజీజ్‌లు



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని విఆర్సీ కళాశాల క్రీడా ప్రాంగ ణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం కార్యక్రమంలో భాగంగా, యువతతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అందులో భాగంగా విఆర్సీ జరిగే ఆ కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లను నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు భారీ ఏర్పాట్లు చేశారు. యువగళానికి విచేస్తున్న యువతని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని నారాయణ, అజీజ్‌లు నాయకులు, కార్యకర్తలని ఆదేశించారు.

## ఎన్నికల సిబ్బందితో సమావేశమైన ప్రత్యేక అధికారి గౌతమ్ ఐఏఎస్




**ఉదయగిరి,మే1,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ కార్యాయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సిబ్బంది సమావేశంలో ప్రత్యేక ఎలక్షన్ కమీషన్ పరిశీలకులు రామ్‌కుమార్ గౌతమ్ ఐఏఎస్ పాల్గొన్నారు.ఈ ఎలక్షన్ సిబ్బందితో ఆయన నియోజకవర్గంలో పరిస్థితులపై ఆరా తీసారు.మే13న జరిగే రాష్ట్రస్థాయి ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల కమీషన్ సూచించిన నియమ నిబంధనలను సిబ్బంది అందుకు అనుగుణంగా తమ విధివిధానాలను రూపొందించుకున్నారా,లేదా అని ఆయన పలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా ప్రశాంతమైన వాతావరణంలో మే13న ఎన్నికలు జరగాలని,నియోజకవర్గంలో ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో ఎన్నికలకు చేసిన ఏర్పాట్లు గురించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.ఎక్కడా కూడా పొరపాటుకు తాడు ఉండకూడదని,ఎన్నికల సంఘం ఆదేశాలను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నెహ్రూబాబు,ఎన్నికల సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి-రిటర్నింగ్ అధికారి



**నెల్లూరు కార్పొరేషన్,మే 1 ప్రభాతవార్త** : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈవీఎంలను ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు ప్రక్రియను అభ్యర్థులు,నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదౌరియా సమక్షంలో అభ్యర్థుల అంగీకారంతో సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ పూర్తి చేశారు.స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల అభ్యర్థులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం విధి విధానాలను ఆర్.ఓ వివరించారు.నగర నియోజకవర్గ పరిధిలోని 248 పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సిన ఈవీఎం లను వాటి సీరియల్ నెంబర్ల ఆధారంగా అభ్యర్థులంతా ఎంచుకున్న సెట్‌ను అందరి సమక్షంలో ఫైనల్ చేశారు.ఫైనల్ చేసిన ఈవీఎంలకు వాటికి సంభందించిన వివరాల పత్రాలను అభ్యర్థులకు అందజేశారు.హోమ్ ఓటింగ్‌కు సంభందించిన రూట్ మ్యాప్ ను అభ్యర్థులకు వివరించారు.

## వైసీపీలో పెద్ద ఎత్తున చేరిన ముస్లిం మైనార్టీలు



**నెల్లూరు రూరల్,మే 1,ప్రభాతవార్త:** నెల్లూరు 43వ డివిజన్ నుంచి వైసిపి నాయకులు మీరా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన యువత, మహి ళలకు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి,వైసిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వా నించారు.ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి గారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలతో ఈరోజు ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేరువవుతున్నారని తెలిపారు.కూటమిగా ఏర్పడిన టిడిపి,బిజెపి,జనసేన పార్టీలను మైనార్టీలు నమ్మే పరిస్థితిలె లేరని అన్నారు.ముస్లిం మైనార్టీ హక్కులను కాల రాస్తున్న చంద్రబాబు నాయుడిని ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిమ మైనార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను నమ్మి ముస్లిం మైనార్టీ ప్రజలు పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు.నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి విజయసాయిరెడ్డి గారిని,సిటీ నుంచి ఖలీల్ అహ్మద్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## సర్పంచ్ నాగిరెడ్డి టీడీపీలోకి




**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు నియోజకవర్గంలోని, కొడవలూరు మండలం, గండవరం గ్రామం, గౌతమ్ నగర్‌కి చెందిన సర్పంచ్ నాగిరెడ్డి సునీల్‌కుమార్ తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న రాజ్యసభ సభ్యుడు, టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో, కోవూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో వారందరూ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రశాంతిరెడ్డి వారందరికీ పసుపు కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తండ్రి, తనయుడు




**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాక కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్, నెల్లూరు నగరంలోని విఆర్సీ కళాశాల మైదానంలో యువతతో జరిగే ముఖాముఖి కార్యక్రమానికి నగరానికి విచ్చేసిన లోకేష్‌ని, టీడీపీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఆయన కుమారుడు వేమిరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్ వారితో కాసేపు సరదాగా మాట్లాడారు.

## సర్వేపల్లి నియోజకవర్గంలో 40 కుటుంబాలు టీడీపీలోకి



**నెల్లూరు మే 1, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలంలోని, కసుమూరు పంచాయతీకి చెందిన 18 కుటుంబాలు, కంటేపల్లి పంచాయతీకి చెందిన 23 కుటుంబాలు వైసీపీని వీడి, బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరారు. చేరినవారిలో దాసరి చిన్నరమణయ్య, ముసుమూరి రమణయ్య, దాసరి రవి, నగళ్ల జయరామయ్య, బాణాల కోటేశ్వరరావు, బాణాల వినోద్‌కుమార్, బాణాల పుల్లయ్య, మద్దెల తిరుపాలు, మద్దెల ఆదిశేషయ్య, చలంచర్ల మూగయ్య, తాంబర్ల శేఖర్, భూపతి శివ, తాంబర్ల పోలయ్య, బూదూరు ఆంజనేయులు, చంద్రగిరి మస్తానయ్య, పెంచలయ్య, మస్తాన్,రాజు, సునీల్, వెంకటేశ్వర్లు, తురకా శ్రీను, దేవళ్ళ లక్ష్మయ్య, దేవళ్ల శ్రీను, పసుపులేటి రాజేష్, నీరుకట్టు, రవీంద్ర, రాపూరు సుబ్రమణ్యం, దేవళ్ళ పవన్, తురకా అశోక్, పెంచలయ్య, పసుపులేటి మస్తానయ్య, దేవళ్ళ నాని, బొలిగర్ల వెంకటేశ్వర్లు, మహేంద్ర, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే వైసిపికి అండ,దండలు ; మేకపాటి



**కలిగిరి, మే1, ప్రభాతవార్త;** వైసిపి పార్టీకి ప్రజల ఆశీర్వాదాలే అండా,దండలని వైసిపి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు. బుధవారం కలిగిరి మండలంలోని వెలగపాడు, పెద్ద అన్నలూరు,వెంకన పాలెం, తెల్లపాడు తదితర గ్రామాలలో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామనికి వచ్చిన ప్రజలు, మహిళలు పెద్దఎత్తున హారతులతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మేకపాటి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రజల్ని నమ్ముకున్నారన్నారు. కూటమి అభ్యర్థులు నాయకుల్ని నమ్ముకున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి 5సంవత్సరాలలో చేసిన మంచిన, అభివృద్ధిని చెబుతూ ఓట్లు వేయమని ప్రజలకు చెబుతున్నారన్నారు. ప్రజలకూడా అదేరీతిలో తమకు అందిన పథకాలను తెలియజేస్తూ ఈ సారి ముఖ్యమంత్రిగా జగన్మో హన్‌రెడ్డిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అది తన ఎన్నికల ప్రచారంలో ప్రజలు చూపుతున్న ఆదరా మా నాలే నిదర్శన మన్నారు.ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫాన్‌గుర్తుపై ఓటువేసి ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయ సాయిరెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని తెలియ జేశారు.తనను గెలిపిస్తే ఉదయగిరి అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానన్నారు.వైసిపి పాలన వస్తే ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి,మండలకన్వీనర్ కాటంరవీంద్రారెడ్డి, పాలూరి కొండారెడ్డి,కోటకిషోర్‌రెడ్డి,నోటి శ్రీనివాసులరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.